VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
నిజామాబాద్ ఆదివారం 28 జూలై 2024
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 01
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



ప్యారిస్ ఒలంపిక్స్ వేడుకల్లో చిరంజీవి దంపతులు

## వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.2లక్షల కోట్లు



బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యం

తెలంగాణకు కేటాయింపులు లేవనడం అసంబద్ధం

ఆదాయ,వ్యవయాలకు పొంతనలేని తెలంగాణ బడ్జెట్

నీతి యాఓగ్ భేటీకి వెళ్లకపోవడం రేవంత్ తప్పు

మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్**: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు లేవన్న విమర్శలో నిజం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహిళలు, యువత, రైతు బడ్జెట్ అని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.రెండు లక్షల కోట్లు, యూత్ ఎంప్లాయిమెంట్, స్కిల్ డెవలెప్‌మెంట్ కోసం లక్షా నలభైఎనిమిది వేల కోట్లు, మహిళల అభవృద్ధికి మూడు కోట్లు, గ్రామీణ అభివృద్ధి కోసం రెండు లక్షల ఆరవై ఆరువేల కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేటాయింపులు జరిగాయన్నారు. రాబోయే ఐదేళ్లలో 20లక్షల మంది యువతీయువకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని బడ్జెట్‌లో స్పష్టం చేసింది. ఉన్నత విద్యను చదివే విద్యార్థులు పది లక్షల వరకు రుణసహాయాన్ని అందించనుందన్నారు. మూడు కోట్ల మహిళా బడ్జెట్లో లక్షల మంది తెలంగాణ మహిళల కు ఉపాధి కలిగే అవకాశం ఉందన్నారు. 20లక్షల వరకు గల ముద్ర రుణాలు తెలంగాణ రాష్ట్రానికి కూడా వర్తిస్థాయన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన కింద గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నిర్మించే మూడు కోట్ల ఇళ్లలో తెలంగాణకు లక్షల ఇళ్లు వస్తాయని ఆయన తెలిపారు.కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్, కాంగ్రెస్ 6 గ్యారంటీలు గాడిద గుడ్డు అని ఎద్దేవా చేశారు. 6 గ్యారంటీలను అమలు చేయలేక కేంద్రాన్ని బద్నాం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి డుమ్మా కొట్టడం దుర్మార్గమన్నారు. కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి నడస్తున్నట్లుంది. సీఎం తీరు తెలంగాణకు పెద్ద నష్టం. భారత్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దడం, కేంద్ర రాష్ట్ర సంబంధాలను బలోపేతం చేయడం నీతి ఆయోగ్ సమావేశం లక్ష్యం. ముఖ్యమంత్రికి ముఖం చెల్లకనే నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లలేదు. కాంగ్రెస్, భారాస నేతలు అవకాశవాదులు. అసెంబ్లీలో రెండు పార్టీలు కలిసే భాజపాకు వ్యతిరేకంగా తీర్మానం చేసింది నిజం కాదా? అవకాశమొస్తే కాంగ్రెస్‌లో భారాస విలీనమవడం ఖాయం అని ఎద్దేవా చేశారు. బ్రోకర్లకు కమీషన్లు ఇచ్చి మర్చంట్ బ్యాంకర్స్ ద్వారా అధిక వడ్డీలకు వేల కోట్లు అప్పు తెచ్చే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందని మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అధిక వడ్డీలకు అప్పు తీసుకువస్తే రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం పడబోతుందన్నారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ జరపాల్సిందేనని చెప్పారు. కాళేశ్వరంపై ఆ రెండు పార్టీలు కలిసి డ్రామాలాడుతున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్‌పై కేంద్రాన్ని నిధులు అడిగిన రాష్ట్ర ప్రభుత్వం.. బడ్జెట్లో ఎందుకు భారీ నిధులు కేటాయించలేదో సమాధానం చెప్పలేదని బండి సంజయ్ విమర్శించారు.

# అవినీతికి పరాకాష్టగా కెసిఆర్ పాలన



పదేళ్లలతో దోపిడీ చేయని రంగం లేదు

గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరల్లో స్కాం

గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి

అబద్దాలతో సభను ఇంకా తప్పదోవ పట్టించలేరు

అసెంబ్లీతో ఘాటుగా సమాధానం ఇచ్చిన సిఎం రేవంత్

2లో..

## భట్టి బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగం



ఆదాయం చూపకుండా కేటాయింపులు

ఎక్సైజ్ ఆదాయం గతం కన్నా మిన్నగా చూపారు

అభూత కల్పనలతో మసిపూసి మారేడుగాయ

బడ్జెట్ ప్రసంగంలో హరీష్ రావు విమర్శలు

2లో..

## బడ్జెట్‌పై అసెంబ్లీలో వాడీవేడి చర్చ



హరీష్ రావు వ్యాఖ్యలకు ఘాటుగా స్పందన

అడుగడుగునా తిప్పికొట్టిన అమాత్యులు

బిఆర్ఎస్ దివళా తీసిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం

కెసిఆర్ వచ్చివుంటే సాక్ష్యాలతో సమాధానం ఇచ్చేవారం

హరీష్ రావుకు డిప్యూటీ సిఎం భట్టి గట్టిగా కౌంటర్

2లో..

## కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు

ఏదైనా జరిగితే వారిదే బాధ్యత

బిఆర్ఎస్ నేత కెటిఆర్ సంచలన ఆరోపణలు



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై గత కొన్నిరోజులుగా బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గా పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి (ఓతినితిబబిస ఢిల్లీ వెళ్లి అక్కడ వరుస సమీక్షలు, కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి ప్రాజెక్టల విషయంలో బీఆర్ఎస్ చేసిన తప్పులను ఎండగట్టారు. కమిషన్ల కోసమే ప్రాజెక్టలు కట్టారని, ఇది పూర్తి చేయడానికి రూ.1.47 లక్షల కోట్లు అవసరమని స్పష్టత ఇచ్చారు. ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సందర్శించారు. అనంతరం హైదరాబాద్ వచ్చిన తర్వాత మీడియా సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ వారే ఏమైనా చేశారేమోననే అనుమానం ఉందని అన్నారు. మేడిగడ్డ 28 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తట్టుకుని నిలబడిందని తెలిపారు. ఏ వరద లేనప్పుడు ప్రాజెక్టు ఎలా కుంగిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రాజెక్టును దెబ్బతీశారని తనకు ఎప్పటినుంచో అనుమానం ఉందని స్పష్టంచేశారు. రేపు ప్రాజెక్టుకు ఏదైనా జరగకూడనిది జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. కాళేశ్వరాన్ని ఏదైనా చేస్తారనే అనుమానం కూడా ఉందని తెలిపారు.

# కాశ్మీర్లో మరో ఘోర ప్రమాదం

## అదుపుతప్పి లోయలో పడ్డ వాహనం 8మంది ప్రయాణికుల దుర్మరణం



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దక్సుం ప్రాంతంలో ఓ వాహనం అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. వీళ్లలో ఐదుగురు చిన్నారులు. ఘటనా స్థలానికి చేరుకున్న రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపడుతున్నాయి. మృతుల్లో ఓ పోలీస్ కూడా ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. అనంత్‌నాగ్ జిల్లాలోని దక్సుంలో వాహనం ఒక్కసారిగా అదుపు తప్పిందని, నేరుగా లోయలో పడిపోయిందని ప్రాథమికంగా తేల్చారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన వాళ్లు మృతి చెందినట్టు తెలుస్తోంది. ఘటనా స్థలంలోనే అందరూ చనిపోయారు. అంతకు ముందు కూడా దొడ జిల్లాలో ఈ తరహా ప్రమాదమే జరిగింది. ఓ బస్ లోయలో పడిపోయిన ఘటనలో మహిళ ప్రాణాలు కోల్పోయింది. 9 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మృతి చెందాడు. ఈ మధ్య కాలంలో ఇక్కడ వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. జులై 21వ తేదీన రాజౌరీలో రెండు వేరు వేరు ప్రమాదాల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. 8 మందితో వెళ్తున్న ట్యాక్సీ చలన్ గ్రామంలో ఓ లోయలో పడిపోయింది.

## ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొచ్చే ఓట్లు అడుగుతాం

ఈ నాలుగేళ్లలో మెట్రోను పూర్తి చేసే బాధ్యత మాదే

అవసరమైతే అక్బరుద్దీన్‌ను కొండగల్‌లో గెలిపిస్తా

డిప్యూటి సిఎంను చేస్తానంటూ..రేవంత్ ఆసక్తికర ప్రకటన

ఎంఐఎంలో సంతోషంగా ఉన్ననంటూ అక్బర్ సమాధానం



హైదరాబాద్:తెలంగాణ అసెంబ్లీలో చర్చ దుమ్మురేపేలా రసవత్తరంగా సాగింది. గత పదేళ్లలో లేని చర్చలు, మాట్లాడే అవకాశాలు కనిపించాయి. విపక్షాల విమర్శలు.. ప్రభుత్వం కౌంటర్.. ఇలా వాడీవేడిగా బడ్జెట్ పై వాదోపవాదాలు కొనసాగుతున్నాయి.. ఈ తరుణంలోనే.. శనివారం నాడు అసెంబ్లీలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీకి బంపర్ ఆఫర్ ఇచ్చారు.. అది కూడా డిప్యూటీ సీఎం పదవితోపాటు.. ఏకంగా తన పక్కనే కూర్చొబెట్టు కుంటానంటూ పేర్కొన్నారు. దీనికి స్పందించిన అక్బరుద్దీన్ తాను ఎంఐఎం పార్టీలో సంతోషంగా ఉన్నానంటూ వ్యాఖ్యానించారు.. అసెంబ్లీలో ఏం జరిగిందో పరిశీలిస్తే.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి పదేళ్లు సమయం ఇచ్చారని.. తమకు నాలుగేళ్ల సమయం ఇస్తే చాంద్రాయణగుట్ట మెట్రో స్టేషన్ లో మిమ్మల్ని ఓటు అడుగుతానంటూ పేర్కొన్నారు. తాను గతంలో ఓబీసీ వ్యక్తికి టికెట్ ఇచ్చానని.. తమకు కూడా ఓబీసీలపై ప్రేమ ఉందని.. ఎంఐఎం అతని గెలుపు కోసం సహకరించాలంటూ కోరారు.. ఈ క్రమంలో.. అక్బరుద్దీన్ స్పందిస్తూ తాము ఎటువెళ్లాలంటూ ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ బీఫామ్‌పై కొడంగల్ నుంచి అక్బరుద్దీన్ పోటీ చేస్తే గెలిపించే బాధ్యతను తీసుకుంటానని సీఎం రేవంత్ అన్నారు. చీఫ్ ఎన్నికల ఏజెంట్‌గా ఉండి ఆయనను గెలిపిస్తానని తెలిపారు. అంతేకాకుండా డిప్యూటీ సీఎంగా అక్బరుద్దీన్‌ను తన పక్కనే కూర్చోబెట్టుకుంటానని చెప్పారు. అయితే, రేవంత్ వ్యాఖ్యలపై స్పందించిన అక్బరుద్దీన్ ఒవైసీ.. మజ్లిస్ పార్టీలో తాను సంతోషంగా ఉన్నానని తెలిపారు.



2లో..

## మరోమారు పెరిగిన గోదావరి వరద

భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక

ధవళేశ్రం వద్ద ఉధృతంగా గోదావరి పరవళ్లు



2లో..

## నేడే లాల్ దర్వాజ మహంకాళి బోనాలు

భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

విస్తృతంగా బందోబస్తు ఏర్పాట్లు

పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రులు

బోనాల సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు



# కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ -2లో ఎత్తిపోతలు

## శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు

పెద్దపల్లి: కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ -2లో ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పరిధిలోని నంది మేడారం పంప్‌హౌస్‌లో అధికారులు మోటార్లు ఆన్ చేశారు. నంది మేడారంలో 4, 6వ మోటార్లను ఆన్ చేసినట్లు అధికారులు తెలిపారు. మరో 3 పంపులు ఆన్ చేసే అవకాశం ఉంది. గాయత్రి పంప్ హౌస్‌కు 6,240 క్యూసెక్కుల నీరు ఎత్తిపోస్తున్నారు. గాయత్రి పంప్‌హౌస్ నుంచి మిడ్ మానేరుకు జలాలు తరలిస్తున్నారు. ఎగువన భారీ వర్షాలు కురవడంతో పాటు ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు పడుతుండడంతో వాగులు, వంకలు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. కడెం ప్రాజెక్టు, పరివాహక ప్రాంతాల నుంచి భారీగా వరద వస్తోంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 20.17 టిఎంసిలుండగా ప్రస్తుతం నీటి నిల్వ 16.91 టిఎంసిలుగా ఉంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్‌ఎ÷-లో 14,349 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 331 క్యూసెక్కులు ఉంది.సంగారెడ్డి జిల్లాలో సింగూరు ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం ప్రవహిస్తోంది. సింగూరు ప్రాజెక్టు నీటి సామర్థ్యం 29.91 టిఎంసిలు ఉండగా నీటి సామర్థ్యం 14.06 టిఎంసిలుగా ఉంది. సింగూరు ప్రాజెక్టు ఇన్‌ఎలో 1595, ఔట్‌ఎలో 391 క్యూసెక్కులుగా ఉంది.

# అవినీతికి పరాకాష్టగా కెసిఆర్ పాలన

**హైదరాబాద్:** అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీష్ రావు వ్యాఖ్యలకు సిఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గత బిఆర్ఎస్ సర్కార్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పదేళ్లలో బీఆర్ఎస్ అన్ని రంగాల్లో అవినీతి చేసిందని అసెంబ్లీలో మండిపడ్డారు. గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, ఆఖరుకు ఆడ బిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనే స్కాం చేశారని విమర్శించారు. ఇంత జరిగినా సభలో మాజీ మంత్రి హరీశ్... ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఇలా తప్పుడు లెక్కలు చెప్తేనే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు గుండుసున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లాలో భూములను కొల్లగొట్టి..చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి..సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.

భారాస ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అప్పుల లెక్కలు చెప్పిన హరీశ్‌రావు అమ్మకాల లెక్కలు చెప్పట్లేదు. భారాస హయాంలో రూ.లక్షల కోట్ల విలువైన ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మారు. పదేళ్లలో పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కేసీఆర్ పాలనలో రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకున్నారు. బతుకమ్మ చీరలు అని చెప్పి సూరత్ నుంచి కిలోల లెక్క తీసుకువచ్చి పంపిణీ చేశారు. బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్ నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిండు సభలో అబద్దాలు మాట్లాడితే సహించమోన్నారు. మోటార్లకు మీటర్లు పెడుతామని 2017లో అప్పటి ప్రభుత్వం ఒప్పుకుంది నిజం కాదా..అని ప్రశ్నించారు. ఆధారాలతో సహా డాక్యుమెంట్లను హరీశ్ కు ఇస్తున్నామని చెప్పారు. అబద్దాలను రికార్డుల నుంచి తొలగించకుంటే కొత్త సభ్యులు నిజమనుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారని మండి పడ్డారు. సభలో సభ్యులు తప్పు మాట్లాడితే సరిదిద్దాల్సిన బాధ్యత సభానాయకుడిగా తనపై ఉందన్నారు రేవంత్.. ప్రతిపక్షానికి తగిన సమయం ఇచ్చామన్నారు. మంత్రి కోమటిరెడ్డి అన్నట్లు హాఫ్ నాలెడ్జ్



..కెసిఆర్‌ది ఫుల్ నాలెడ్జ్ అంటూ చేయిచూపుతూ ఎద్దేవా చేశారు. హరీష్ రావు సభను సభ్యులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మోటార్లకు మీటర్ల విషయంలో వాళ్లేదో కేంద్రంతో నిలబడి కొట్లాడినట్లు మాట్లాడుతున్నరు. ఇది అబద్ధం... వారి తప్పులను కప్పి పుచ్చుకోవడానికి సభలో బుకాయించడం సరికాదు. ఈ విషయంలో రికార్డులను సవరించాల్సిన అవసరం ఉంది. మీటర్ల విషయంలో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను సభ ముందు ప్రవేశపెడుతున్నా. ఆరు నెలల్లో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ వద్ద మీటర్లు బిగిస్తామని 4 జనవరి 2017న ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంపై అధికారులు అజయ్ మిశ్రా, రఘుమా రెడ్డి, ఏ.గోపాల్ రావు సంతకం పెట్టారు. మోదీ ప్రభుత్వంతో ఆనాడు ఆరు నెలల్లోగా డిస్టిబ్యూషన్ ట్రాన్ఫార్మర్స్‌కు మీటర్లు బిగిస్తామని కేసీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. సభలో నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్న హరీష్ రావు.. వారి హయాంలో జరిగిన ఒప్పందాలను చదువుకుని మాట్లాడాలని సూచించారు. అబద్దాలతో హరీష్ రావు ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారన్నారు. ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే వారు నమ్మడానికి సిద్ధంగా లేరని చెప్పారు.

'ప్రజలు శిక్షించినా వాళ్ల ఆలోచన మారలేదు.. అదే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. లక్షల కోట్ల విలువైన ఔటర్ రింగ్ రోడ్డును రూ.7వేల కోట్లకే తెగనమ్మారు. గొర్రెల స్కీం పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నారు. గొప్ప పథకం అని చెప్పిన బతుకమ్మ చీరల్లోనూ అవినీతికి పాల్పడ్డారు. ఆడబిడ్డల సెంటిమెంట్ నూ దోపిడీకి ఉపయోగించు కున్నారు. కురుమ, యాదవుల సోదరులను అమాయకులను చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారు. కాళేశ్వరం ఖర్చు విషయంలోనూ గతంలో ఒకటి చెప్పి...ఇప్పుడు రూ.94వేల కోట్లు అని చెబుతున్నారు. అని ఫైర్ అయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని భూములు అమ్మిందో లెక్కలు తీద్దామా అని సవాల్ చేశారు. 'మీరు ఎన్ని వేల కోట్ల విలువైన భూములు అమ్మారో లెక్క తీద్దాం. అప్పుల లెక్కలు చెబుతున్నారు... కానీ అమ్ముకున్న లెక్కలు చెప్పడంలేదు. పదేళ్లయినా పాలమూరుకు చేసిందేం లేదు. 20లక్షల కోట్లకు పైగా ఖర్చుపెట్టినా పాలమూరు ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి కారణం వీళ్లు కాదా? రంగారెడ్డి జిల్లాను ఎడారిగా మార్చారు. గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నా... రంగారెడ్డి జిల్లాపై నిర్లక్ష్యం వహించారు. రంగారెడ్డి జిల్లా ఆస్తులు అమ్ముకున్నారు కానీ జిల్లాకు సాగు నీరు ఇవ్వలేదు. ప్రజలు బీఆరెస్ కు గుండుసున్నా ఇచ్చినా బుద్ధి మారకుండా ఇలా మాట్లాడటం సరైంది కాదు. అని రేవంత్ సూచించారు. బీఆర్ఎస్ నిజాయితీ పాలన అందించి ఉంటే... బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్స్, గొర్రెల పంపిణీ పై విచారణకు సిద్ధంగా ఉన్నారో లేదో చెప్పాలని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఇకపోతే తెలంగాణలో లా అండ్ ఆర్డర్ దెబ్బతిందని హరీశ్ రావు అన్నారు. 8 నెలల్లో లక్షకు పైగా కేసులు నమోదయ్యాయని చెప్పారు. నిరుద్యోగ భృతికి బడ్జెట్ లో కేటాయింపులు లేవన్నారు. హైదరాబాద్ సహా రాష్ట్రంలో మర్డర్లు, రేప్ లు జరిగాయని..లా అండ్ ఆర్డర్ ను కాపాడాలని కోరారు హరీశ్ రావు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్బాబు లేచి ఘాటుగా స్పందించారు. పట్టపగలు పెద్దపల్లి జిల్లాలో లాయర్ దంపతులను చంపితే దిక్కు లేదని , మీరా శాంతిభద్రతల గురించి మాట్లాడేదని అన్నారు.

# బడ్జెట్‌పై అసెంబ్లీలో వాడీవేడి చర్చ

**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌పై రసవత్తర చర్చ నడిచింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మొదలు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలసీల్లో జరిగిన అవకతవకలపై చర్చ వాడీవేడీగా జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ఒకవైపు.. సీఎం, మంత్రులు ఒకవైపు సవాళ్లు, ప్రతిసవాళ్లు, వివరణలతో సభ దద్దరిల్లింది. బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైన తరువాత అధికార పక్షం నుంచి ముఖ్యమంత్రి, మంత్రులు తమ ప్రభుత్వ ఘనతను వివరిస్తుండగా.. విపక్షం నుంచి హరీష్ రావు తనదైన శైలిలో ప్రభుత్వంలోని లోపాలను, తప్పుల ను ఎత్తి చూపారు. సభలో బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రసంగిస్తూ.. గత పదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారన్నారు. ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారన్నారు. అస్తవ్యస్థంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను ఇప్పుడిప్పుడే దారికి తెస్తున్నామని అన్నారు. రాష్ట్రాన్ని బాగు చేసే బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని.. బీఆర్ఎస్ నేతలకు కంటగింపుగా ఉందన్నారు. తమలాగా వివిధ మార్గాల్లో నిధులు మళ్లించడం లేదని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. ఇవాళ ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు వస్తారని భావించామన్నారు. ఆయన వస్తే అన్నింటికీ సమాధానం చెబుదాం అనుకున్నా మని.. కానీ, ఆయన సభకు రాలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ ఆదాయాన్ని ఒకే కుటుంబం చేతిలో పెట్టారని ఆరోపించారు. ఇది అబద్దాల బ్జడెట్. రూ. 18,228 కోట్లు ఆదాయం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ద్వారా ఎలా వస్తుందని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశ్నించారు. ఎలా ఆదాయం పెంచుతారో చెప్పాలి? ఎక్సైజ్ శాఖను చూస్తే కాంగ్రెస్ సిగ్గుతో తలదించుకోవాలి. 2023-24లో ఎక్సైజ్ ప్రతిపాదిత ఆదాయం రూ. 19,884 కోట్లు.



ఇప్పుడు రూ. 25,617 కోట్లు పెట్టారు. పోయిన సంవత్సరం కంటే రూ. 7,773 కోట్లు అదనపు ఆదాయం వస్తుందని ప్రభుత్వం చెబుతోంది. ఎక్సైజ్ శాఖ ద్వారా రూ. 42 వేల కోట్లు రావాలంటే గల్లీకో బెల్ట్ షాప్ పెట్టాలి. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ఒక మాట, ప్రతిపక్షంలో ఉంటే మరో మాట చెబుతోంది. ప్రజలను పీల్చి పిప్పి చేసి ఆదాయం రాబడతమని మంత్రి జూపల్లి ఒప్పుకు న్నారు.' అంటూ ఎక్సైజ్ విధానంపై తనదైన శైలిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.గత ఏడాదే వైన్ షాపులు వేలం వేశామని హరీష్ రావు అంటున్నారు. ఈ సంవత్సరం పెట్టాల్సిన యాక్షన్ గత ఏడాదే ఎందుకు పెట్టారు. ఎంత దొరికితే అంత దోచుకోవడమే మీ ఆలోచన. టానిక్ లాంటి షాపులకు అనుమతి ఇచ్చి ఆదాయాన్ని ఒకే కుటుంబ సభ్యుల చేతికి మళ్లించారు. మేము అలా కానివ్వం అని హరీష్ రావుకు మంత్రి భట్టి కౌంటర్ ఇచ్చారు. 'ఎన్నికలప్పుడు బెల్ట్ షాపులు ఎత్తేస్తమని చెప్పారు. మరి బెల్ట్ షాపులు ఎత్తేసి ఎలా ఆదాయం పెంచుకుంటారో చెప్పాలి?

నాన్ టాక్స్ రెవెన్యూ గత ఏడాది రూ. 23 వేల కోట్లు వచ్చింది. ఈసారి రూ. 35 వేల కోట్లు వస్తుందని బ్జడెట్‌లో పెట్టారు. రైతు రుణాల కోసం మేము భూములు అమ్మామని ఆనాడు రేవంత్, భట్టి, శ్రీధర్ బాబు రచ్చ చేశారు. ఇప్పుడు రూ. 10 వేల కోట్లు భూములు అమ్మి ఆదాయం సమకూర్చుంటామని చెప్పారు. ఇది వారి ద్వంద వైఖరి కాదా? రూ. 14 వేల కోట్లు అడిషనల్ రెవెన్యూ మొబులైజేషన్ అన్నారు. ఆ బ్రహ్మ పదార్థం ఏంటో? అదెలా వస్తుందో? చెప్పాలి. రుణమాఫీకి బడ్జెట్‌లో రూ. 25 వేల కోట్లు మాత్రమే పెట్టారు. మరి మిగిలిన రూ. 5 వేల కోట్ల పరిస్థితి ఏంటి? డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వం ఆలస్యం చేసింది. మీరు ఆలస్యం చేయడం వల్ల వచ్చిన వడ్డీని రైతులు ఎందుకు కట్టాలి? నర్సాపూర్ నియోజక వర్గం కొత్తపేట గ్రామంలో సాధి ఆంజనేయులు అనే రైతుకు రూ. 90,575 అప్పు ఉంది. ఆయనకు డిసెంబర్ 9 తర్వాత నుంచి ఇప్పటి వరకు అయిన వడ్డీ కడితేనే రుణమాఫీ చేశారు. రూ. 72 వేల కోట్ల అప్పులు మేము అధికారంలోకి వచ్చేనాటికి ఉన్నాయి. మేము పదేళ్లలో చేసింది రూ. 4.26 లక్షల కోట్లు. కానీ, మేము రూ. 7 లక్షల కోట్లు అప్పులు చేశామని భట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కరోనా, కేంద్ర విధాన నిర్ణయాల వల్ల రూ. 42 వేల కోట్ల అప్పులు అనివార్యంగా చేయాల్సి వచ్చింది. అవి కూడా తీసేస్తే మేము నికరంగా చేసిన అప్పు రూ. 3,86,890 మాత్రమేనని అని హరీష్ రావు వివరించారు. ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. ఏ ప్రభుత్వ మైనా సంక్షేమ పథకాలు బాగా అమలు చేస్తే.. అవి ప్రజల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయి. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన ఫీజ్ రీయింబర్స్‌మెంట్స్, ఆరోగ్య శ్రీ, 108 సేవలను మార్చకుండా అమలు చేశాము' అని హరీష్ రావు వివరించారు.

# సీపీఆర్ పై అవగాహన కలిగి ఉండాలి.

## - జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జూలై 27**

అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారిని ప్రాణాపాయం బారి నుండి కాపాడేందుకు ఎంతగానో ఉపకరించే సీ.పీ.ఆర్ నిర్వహణ విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ సూచించారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగులతో పాటు వివిధ వర్గాల వారికి సీ.పీ.ఆర్ శిక్షణ ఆవశ్యకతపై శనివారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 'పునర్జన్మ' పేరుతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆకస్మికంగా గుండెపోటుకు లోనై ప్రాణాపాయ స్థితికి చేరిన వారికి సీ.పీ.ఆర్ ప్రక్రియను ఎలా అందించాలనే దానిపై రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు ప్రయోగాత్మకంగా చేసి చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా




డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం మాట్లాడుతూ, సీపీఆర్ అనే చిన్న ప్రక్రియ ద్వారా ఎంతో విలువైన నిండు ప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారిని గమనించిన వెంటనే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సీపీఆర్ ప్రక్రియను అమలు చేయాలని సూచించారు. ఆహారపు అలవాట్లు, మారిన జీవనశైలి వంటి అనేక కారణాల వల్ల ప్రస్తుతం అనేకమంది ఆకస్మికంగా గుండెపోటుకు గురవుతున్నారని, అత్యవసర చికిత్స అందక మృతి చెందుతున్నారని అన్నారు. ఇలాంటి సందర్భాలలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారికి సరైన విధానంలో సీపీఆర్ చేస్తే, కనీసం 10 మందిలో ఐదుగురు బ్రతికేందుకు అవకాశం ఉంటుందన్నారు. సీ.పీ.ఆర్ టెక్నిక్స్ తెలుసుకున్న వారు, ఒక్కొక్కరు మరో పది మందికి నేర్పించాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరు సీపీఆర్ గురించి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనివల్ల ఆపద సమయంలో తమ కుటుంబ సభ్యులతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ రసూల్ బీ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగూరావ్ పాల్గొన్నారు.

# మరోమారు పెరిగిన గోదావరి వరద

**భద్రాచలం:** ఎగువన కురుస్తోన్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరికి వరద ఉధృతి పెరుగుతోంది. గత కొద్ది రోజులుగా తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరగడంతో నదీ పరీవాహక ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శనివారం మధ్యాహ్నానికి నీటిమట్టం 52.20 అడుగులకు చేరగా.. రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగించారు. తాజాగా, నీటి మట్టం 53 అడుగులకు పెరగడంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద ఉధృతితో భద్రాచలం పరిసర ప్రాంతాలకు రవాణా స్తంభించింది. దుమ్ముగూడెం వెళ్లే రహదారిలో ప్రధాన రహదారులు నీట మునిగి రాకపోకలు బంద్ అయ్యాయి. స్థానిక ఏఎంసీ కాలనీ చుట్టుపక్కల బ్యాక్ వాటర్ చేరుకోవడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. కాగా, వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరిలో వరద ప్రవాహం పెరుగుతుండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని.. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ.. లోతట్టు గ్రామాల ప్రజలను అలర్ట్ చేయాలని సూచించారు. అటు, దుమ్ముగూడెం, పర్ణశాల వద్ద గోదారి నీటిమట్టం 25 అడుగులు దాటింది. సున్నంబట్టి రోడ్డుపైకి గోదావరి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు, మలుగు జిల్లా వాజేడు మండలం పేరూరు వద్ద గోదావరికి నీటిమట్టం పెరిగింది. ఈ క్రమంలో వెంకటాపురం నుంచి భద్రాచలం వెళ్లే మార్గంలో భోదాపురం, కుక్కతోగు, బల్లకట్టు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రహదారిపైకి నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు, తెలంగాణ నయాగరాగా పేరుగాంచిన బొగత జలపాతానికి సైతం వరద పోటెత్తింది. వెంకటాపురం మండలంలో పాలెంవాగు జలాశయం నాలుగు గేట్లు ఎత్తేసి నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాలతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తోన్న వేళ చేపల వేటకు ఎవరూ వెళ్లొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.ఎగువ ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో వరద నీరు రాజమహేంద్రవరం వైపుగా ప్రవహిస్తోంది. ప్రస్తుతం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 13.75 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. సముద్రంలోకి 12.72 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అటు, కోనసీమలోని గౌతమి, వశిష్ట, వైనతేయ నదీ పాయలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. లంక గ్రామాల్లో వరద నీరు చుట్టుముట్టడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ధవళేశ్వరం నుంచి వరద నీరు సముద్రంలోకి వదులుతుండడంతో యానాంలో ప్రవహించే గౌతమీ గోదావరి బాలయోగి వారధి వద్ద వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. రాజీవ్ బీచ్ పరీవాహక ప్రాంతంలో మత్స్యకారులు అప్రమత్తమయ్యారు. వారి మెకనైజ్డ్ బోట్లు, నావలు, వలలు కొట్టుకుపోకుండా జాగ్రత్తలు చేపట్టారు.

# నేడే లాల్ దర్జా మహంకాళి బోనాలు




**హైదరాబాద్:** భాగ్యనరంలోని పాతబస్తీ సింహవాహిని మహంకాళి బోనాల మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. జాతర సందర్భంగా లాల్ దర్వాజ ముస్తాబు అయ్యింది. పాత బస్తీలోని సింహవాహిని ఆలయంతో పాటు మరో 330 ఆలయాలను శోభాయమానంగా అలంకరించారు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారికి జల్లెకడువ నిర్వహించనున్నారు. తెల్లవారు జామున 4 గంటలకు బలిహరణ, ఉదయం 5.30 గంటలకు దేవి మహాభిషేకం అనంతరం యాత్రికులను దర్శనానికి అనుమతిస్తారు. బోనాలను పురస్కరించుకుని లాల్ దర్వాజ సింహవాహిని ఆలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాలబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. మరోవైపు కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జీమండి నల్ల పోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఇంకా చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్టీఆర్ నగర్ సరూర్ నగర్ ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. లాల్‌దర్వాజ బోనాలకు వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 100 ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచినట్లు గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పాతబస్తీ లాల్ దర్వాజ బోనాలు సందర్భంగా 2,500 మంది పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. పాత బస్తీలోని ఫలక్‌నుమా, చార్మినార్, బహదూర్‌పురా, మీర్‌చౌక్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈనెల 28, 29 తేదీల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. ఆదివారం బోనాల ఊరేగింపు, సోమవారం ఘటాల ఊరేగింపు పాతబస్తీలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆది, సోమవారాల్లో రాత్రి 11 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు అదనపు సీపీ వెల్లడించారు. అక్కన్న మాదన్న దేవాలయం నుండి నయాపూల్ వరకు ఏనుగుపై ఈ భారీ ర్యాలీ తెల్లవారుజాము నుండి రాత్రి వరకు కొనసాగుతుంది. కాగా.. లాల్ దర్వాజ దేవాలయం, ఎంజీబీఎస్, రెత్తి÷ల్, జేబీఎస్ వద్ద హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశారు. సమాచారం కోసం 9959226154, 9959 226160 నంబర్లలో సంప్రదించవచ్చని వెల్లడించారు. హిమ్మత్‌పురా నుంచి షంషీర్‌గంజ్ వైపు వెళ్లే వాహనాలను గౌలిపురా, సుధా టాకీస్ మీదుగా మళ్లిస్తారు. చాంద్రాయణగుట్ట, ఉప్పుగూడ నుంచి నగరంలోకి వచ్చే వాహనాలను గౌలిపుర, నాగుల్చింత మీదుగా మళ్లిస్తారు. మహబూబ్ నగర్ ఎక్స్ రోడ్డు నుంచి వచ్చే వాహనాలను జహనుమా, గోశాల, తాడ్‌బాన్, ఖిలావత్ మీదుగా మళ్లిస్తారు.ఇంజిన్ బౌలి నుండి షంషీర్‌గంజ్ వైపు వచ్చే వాహనాలను మళ్లించడం జరుగుతుంది. చార్మినార్ నుంచి వచ్చే వాహనాలను హరిబౌలి వద్ద మళ్లిస్తారు. చాదర్‌ఘాట్ నుంచి వచ్చే వాహనాలను పురానా హవేలీ రోడ్డు, శివాజీ బ్రిడ్జి వద్ద మళ్లిస్తారు. మొగల్‌పురా, మీర్‌చౌక్ నుంచి వచ్చే వాహనాలను మీర్ కా డియారా వైపు మళ్లించనున్నారు.

# భట్టి బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగం

**హైదరాబాద్:** మల్లు భట్టివిక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగంలా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఆదాయాం చూపకుండా కేటాయింపులు చేశారు.
ఎక్సైజ్ ఆదాయం గతం కన్నా మిన్నగా చూపారు. అభూత కల్పనలతో మసిపూసి మారేడుగాయ చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన బాగాలేదని మాటలు చెబితే సరిపోతుందా అని ప్రశ్నించారు. రూ.4.5 లక్షలు లేని జీఎస్‌డీపీని రూ.14 లక్షలకు తీసుకెళ్లింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై సాధారణ చర్చను ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వ పాలన బాగాలేదని ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. పదేండ్ల పాలనలో ఉన్న సమాచారాన్ని తొలగించారు. కంప్యూటర్ నుంచి తొలగిస్తారేమో కానీ, ప్రజల మెదడు నుంచి తొలగించలేరని పేర్కొన్నారు. అక్షరాలను తొలగిస్తారేమో కానీ, అనుభవాల్ని తొలగించలేరన్నారు. బీఆర్ఎస్ శ్రమను, కాంగ్రెస్ ఎనిమిది నెలల డ్రామాలను ప్రజలు చూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తం అవాస్తవాలతో నిండి ఉంది. ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని బడ్జెట్లో పెట్టారు. పన్నేతర ఆదాయంలో రూ.35 వేల కోట్లు వస్తుందని చూపించారు. ఎలా వస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. విధానాల రూపకల్పన కంటే బీఆర్ఎస్‌ను తిట్టడంపైనే ఎక్కువ దృష్టిపెట్టారన్నారు. గతంలో రుణమాఫీ కోసం భూములు అమ్మితే భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇప్పుడు రూ.10 వేల కోట్ల విలువ చేసే భూములు అమ్మి నిధులు సమీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మీ మాటపై గౌరవం ఉంటే భూములు అమ్ముకునే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సాధ్యంకాని తరహాలో ఆదాయం ఎక్కువ చూపించారని, తప్పనిసరి ఖర్చులను తక్కువ చేసి చూపించారన్నారు.

# ఆడపిల్లలను వేధిస్తే తాట తీయండి

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. బాధ్యతలు స్వీకరించిన దగ్గరి నుంచి ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తున్నారు. తనకు వచ్చిన దరఖాస్తులను వెను వెంటనే పరిశీలించి పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. 'జనవాణి - జనసేన - భరోసా' పేరిట పవన్ కళ్యాణ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ఆడపిల్లలను వేధిస్తే తాట తీయండి అని పోలీసులు ఆదేశించారు. తిరుపతిలో జులాయిల ఆట కట్టించండని అన్నారు. ఫిర్యాదులపై స్పందించి.. పోలీసులకు హుకూం జారీ చేశారు. అర్జీల స్వీకరణలో తక్షణ పరిష్కారికి పవన్ ఆదేశాలు ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖలకు పంపి, పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారు. అర్జీల స్వీకరణలో భాగంగా శనివారం నాడు జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. దీంతో దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. సమస్యలు త్వరగా పరిష్కారం అవుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.






# బహుజనులకు "రాజ్యాధికారం" రావాలి.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జులై 27:**

బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రకుల పేదలైన బహుజన ప్రజల సకల సమస్యలకు బహుజన రాజ్యాధికారం ద్వారా మాత్రమే పరిష్కారమవుతాయని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. శనివారం బిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ఉమ్మడి భూ సదస్సు జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో నిర్వహించారు. బిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ లు సబ్బని లత , కె. శ్రీనివాస్ ల అధ్యక్షతన జరిగిన భూ సదస్సుకు జస్టిస్ చంద్రకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో బహుజన కులాల ప్రజలు 93% ఉన్నారని అన్నారు. కాని అనాదిగా ఈ ప్రాంతంలో కొన్ని వర్గాల చేతుల్లోనే రాజ్యాధికారం బంది అయిందన్నారు.

93% ఉన్న బహుజన శ్రామిక ప్రజల రాజకీయ నాయకత్వంలో ఏర్పడే బహుజన రాజ్యాధికారంలో నే అన్ని వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తేల్చి చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలవుతున్న బహుజన శ్రామిక ప్రజలు ఇంకా స్వంత ఇల్లు కోసం, రేషన్ కార్డు కోసం, ఉచిత బియ్యం కోసం పోరాటాలు చేసే




దౌర్భాగ్య పరిస్థితి ఉందని అన్నారు. దీనికి కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలే ప్రధాన కారణమని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా భూ సదస్సుల ద్వారా బహుజన శ్రామిక ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల పట్టాలు, ధరణి ఇతర భూ సమస్యలపై పోరాడుతున్న బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటిని ఆయన అభినందిస్తూ, బిఎల్ఎఫ్ జరిపే పోరాటాలకు తన సంపూర్ణ మద్దతు తెలిపారు.అనంతరం బిఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ మాట్లాడుతూ, మార్క్సిజం, అంబేద్కరిజం సైద్ధాంతిక రాజకీయ ఆలోచన విధానంతో తెలంగాణలో బహుజన రాజ్యాధికారం కోసం దీర్ఘకాలిక లక్ష్యంతో ఉద్యమిస్తున్న బిఎల్ఎఫ్ ను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## అన్ని వర్గాల సమస్యలకు అప్పుడే పరిష్కారం.

## బిఎల్ఎఫ్ భూసదస్సు లో జస్టిస్ చంద్రకుమార్ వెల్లడి.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్నా హామీల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురి కావల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ లు దండి వెంకట్, వనం సుధాకర్, నూనె వెంకటస్వామి, రాష్ట్ర నాయకులు ఎస్. సిద్ధిరాములు, బిసి సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ యాదవ్, ఉమ్మడి జిల్లా నాయకులు వడ్ల సాయి కృష్ణ, అబ్బగోని అశోక్ గౌడ్, బి. జగదీష్ , కె.మధు, జిజాబాయి, దండు జ్యోతి, గీతాంజలి, గంగాధర్, సాయి కాంబ్లే, జబ్బార్ నాయక్, లింగం మాల లు పాల్గొన్నారు.

## ఏపీజే అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం.

### - "సత్యశోధక్" ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య.



**వేగుచుక్క న్యూస్, సిరికొండ, జులై 27:**

అణు వైజ్ఞానిక రంగంలో విప్లవాత్మక మార్పులతో భారత ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన అపరమేధావి, దేశం గర్వించే శాస్త్రవేత్తగా, విద్యావేత్తగా, రాష్ట్ర పతిగా అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు.బహుముఖ ప్రజ్ఞాశాలి, భారతరత్న, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే (అవుల్ పకీర్ జైనులబ్దిన్) అబ్దుల్ కలాం 9 వ వర్ధంతిని సత్యశోధక్ పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, ఒక మారుమూల గ్రామం నిరుపేద కుటుంబంలో జన్మించి, నిరాడంబర జీవితంతో క్షిపణి పితామహుడుగా, దేశ ప్రథమ పౌరుడి స్థాయికి ఎదిగిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు.వినూత్న ఆలోచనలతో భారతదేశాన్ని క్షిపణి తయారులలో ప్రపంచ అగ్రదేశాల సరసన నెలబెట్టిన బహుముఖ ప్రజ్ఞశాలి అని, 'కలలు కనండి...వాటిని సాకారం చేసుకోండి' అంటూ యువతలో స్ఫూర్తిని నింపుతూ మిస్సైల్ మ్యాన్ గా ప్రసిద్ధికెక్కిన అబ్దుల్ కలాం స్ఫూర్తితో నేటి యువత, విద్యార్థులు దేశ ఔన్నత్యాన్ని పెంపొందించుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలి.

### - బాలల హక్కుల సంక్షేమ సంఘం డిమాండ్.



**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్**

దివ్యాంగులను కించపరుస్తూ మాట్లాడిన ఐఏఎస్ అధికారిణి స్మితాసబర్వాల్ పై తక్షణమే చర్యలుతీసుకోవాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ ప్రభుత్వాన్ని కోరారు. చట్టాలను అమలు చేయాల్సిన ఐఏఎస్ అధి కారిణి తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాల్సింది పోయి సమర్థించుకోవడం కోసం పడరాని పాట్లు పడుతున్నారని వారన్నారు. స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. 2016 లో దివ్యాంగుల చట్టం వారికి అనేక హక్కులను కల్పించిందని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం వైకల్యం కలిగిన ప్రతి ఒక్కరికీ అందరితో పాటు సమానంగా ఎదగడానికి, ఆత్మగౌరవంతో జీవించడానికి కావాల్సిన పరిస్థితులను ప్రభుత్వమే కల్పించాలని, వైకల్యం పేరుతో దివ్యాంగుల జీవించే హక్కును ఎవరూ కూడా హరించడానికి వీల్లేదని అన్నారు. చాలామంది వైకల్యం కలిగిన వారు జీవితంలో ఉన్నత స్థాయి నైపుణ్యాలతో రాణిస్తున్నారని, ఉన్నత శిఖరాలకు చేరుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. దివ్యాంగులు అంటే డిజేబుల్డ్ కాదని వారు స్పెషల్లీ ఏబుల్డ్ అని వారన్నారు.

## అగస్ట్ 15 తర్వాత హెల్మెట్ తప్పనిసరి: సీపీ

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



ద్విచక్ర వాహనాదారులు అగస్ట్ 15 తరువాత హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సీపీ కల్మేశ్వర్ పేర్కొన్నారు. పోలీసు కమీషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో ద్విచక్ర వాహనాదారులు తమ వ్యక్తిగత రక్షణ నిమిత్తం తప్పక హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు.

## అథ్లెటిక్ క్రీడాకారుడు అజయ్ కి ఆర్థిక సాయం.



**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, జులై 27:**

జాతీయ స్థాయిలో రాణిస్తున్న నిరుపేద అథ్లెటిక్ క్రీడాకారుడు అజయ్ కి ఇజ్రాయెల్ తెలంగాణా అసోసియేషన్ మహేష్ గౌడు ఆర్థిక సహాయం అందించినట్టు నలంద పాఠశాల యాజమాన్యం ప్రసాద్ తెలిపారు. నిజామాబాద్ పట్టణనికి చెందిన అజయ్ తమ పూర్వ విద్యార్థి అని, గతంలో తమ పాఠశాలనుండి ఆర్థిక సాయం అందించి ప్రోత్సహించడం జరిగిందన్నారు. అజయ్ మరింత మెరుగైన ప్రదర్శన కోసం శిక్షణ పొందడానికి ఆర్థిక ఇబ్బందులతో దాతల కోసం సంప్రదించడంతో అసోసియేషన్ బోర్డు మెంబర్ అయిన ఎల్లా ప్రసాద్ (సిరిసిల్ల) 20000 వేల రూపాయాలు తెలంగాణ అసోసియేషన్ బోర్డ్ తరఫున ఆర్థిక సహాయం అందించారని తెలిపారు.

# సామాజిక బాధ్యతతో తగాదాలను పరిష్కారించాలి.

### - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్.

**వేగుచుక్క న్యూస్,కామారెడ్డి, జూలై 27**

స్వచ్ఛందంగా సామాజిక బాధ్యతతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ సూచించారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2023లో తీసుకొచ్చిన మీడియేషన్ యాక్ట్ ద్వారా సామాజిక స్పృహ సేవా భావం కలిగిన కొందరిని కమ్యూనిటీ మెడిటేషన్ వాలంటీర్లుగా ఎంపిక చేసామన్నారు. చిన్న చిన్న తగాదాలతో పోలీస్ స్టేషన్ లు , కోర్టుల వరకు వెళ్లి సమయం, ధనం వృధా చేసుకుంటున్నారని ఇరు వర్గాల సముదాయించి సమస్యను పరిష్కరిస్తే న్యాయంతో పాటు స్నేహపూర్వకంగా సమాజం నిర్మితమవుతుందని అన్నారు. కేరళ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఇలాంటి మీడియేషన్ సెంటర్ ల ద్వారా ఐదువేలకు పైగా కేసులు పరిష్కరించడం జరిగిందని అన్నారు హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ జె. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, తెలంగాణలో ఒక సామాజిక కార్యకర్తల, పెద్దమనుషుల సమక్షంలో తగాదాలను పరిష్కరించడానికి కమ్యూనిటీ మెడియేషన్ వాలంటరీలు పని చేయాలన్నారు. చిన్న సమస్యల వల్ల ఏండ్ల తరబడి క్యూ పెంచుకుంటున్నారని, కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరులు జీవితం కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని డబ్బులను వృధా చేసుకుంటున్నారని తెలిపారు. ఎలాంటి క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ లేని కమ్యూనిటీ వాలంటీర్ల కు గొప్ప బాధ్యతను సక్రమంగా ఎలాంటి లాభేక్ష లేకుండా సామాజిక బాధ్యతతో కుటుంబ, వ్యక్తిగత, భూ వైవాహిక తగాదాలను పరిష్కరించాలని సూచించారు. గ్రామాలలో కొందరు ప్రజలు కోర్టు కేసుల వరకు వెళ్తున్నారని, పరిష్కరించుకునే సమస్యల సైతం పంతాలకు పోయి పోలీస్ కేసులు వరకు వెళ్తున్నారని అన్నారు. ఏళ్ల క్రితం గ్రామాల్లో పెద్ద మనుషులే ఇరు వర్గాలతో మాట్లాడి సమస్యను అక్కడికక్కడే పరిష్కరించేవారన్నారు. ఇప్పటినుండి సమస్యలను పరిష్కరించి



కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్ల రాష్ట్రంలో ఆదర్శవంతంగా పనిచేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, రాజీమార్గం ద్వారా సమస్యలను పరిష్కరించడం వల్ల సమాజంలో మంచి వాతావరణం ఏర్పడుతుందని ఇందుకోసం వాలంటరీల కృషి చేయాలని సూచించారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సమాజంలో మంచి పేరు, రాజకీయ ప్రమేయం లేని, ఇలాంటి క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ లేని వారిని గుర్తించి కమ్యూనిటీ వాలంటరీగా ఎంపిక చేశామని సామాజిక బాధ్యతతో చిన్నచిన్న తగాదాలను పరిష్కరించాలని, ఎలాంటి ప్రభావములకు గురి కావద్దని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సింధు శర్మ సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబెర్ సెక్రటరీ పంచాక్షరీ, కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డాక్టర్ సిఎచ్ వి అర్ అర్. వరప్రసాద్, అడిషనల్ జిల్లా న్యాయ మూర్తి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ , సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ టీ. నాగరాణి, జూనియర్ సివిల్ జడ్జి కే. సుధాకర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి దీక్ష, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సూపరింటెండెంట్ వి. చంద్రసేన్ రెడ్డి, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు .

# ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి నలుగురు వైద్యులు.

### వినయ్ రెడ్డి చొరవతో స్పందించిన ఆరోగ్య శాఖ మంత్రి.

**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, జులై 17**

ప్రభుత్వ ఆసుపత్రికి ప్రజల ఆరోగ్యరీత్యా వైద్యులను కేటాయించాలని కోరుతూ ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి విన్నపంకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెంటనే స్పందించారు. ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి నలుగురు వైద్యులను నియమిస్తూ శనివారం నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్మూర్ నియోజకవర్గం అంకపూర్ గ్రామంలో లాలన వృద్ధ ఆశ్రమానికి మంత్రి వచ్చినప్పుడు, హైదరాబాద్ లోని మంత్రి కార్యలయంలో వైద్యుల కోసం కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. వైద్య విధాన పరిషత్ లో ఉన్న ఆర్మూర్ 100 పడకల ఆసుపత్రిని అన్ని విధాలుగా సదుపాయాలు కల్పించి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో తీసుకురావాలని మంత్రిని కోరామని అన్నారు. అలాగే ఈ మధ్య జరిగిన వైద్యుల బదిలీలో ఆర్మూర్ నుండి వైద్యులు ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు బదిలీ అయి వెళ్లారని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చూడాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు.



ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉన్నందున, ఖాళీలను భర్తీ చేయాలని కోరామని అన్నారు. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి స్పందిస్తూ ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యులను నియమిస్తూ ఆరోగ్య శాఖ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయని తెలిపారు. ఇదివరకు కీళ్లు, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ అమృతరామ్ రెడ్డిని తిరిగి ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారని, చాతి వైద్య నిపుణులు డాక్టర్ బల్వీర్ సింగ్ , కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ స్నేహ, దంత వైద్యులు డాక్టర్ సతీష్ లను నియమిస్తూ వైద్య ఆరోగ్యశాఖ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయని ఆయన తెలిపారు. మంత్రి వైద్యులనే కాక ఆసుపత్రికి సంబంధించిన 22 మంది స్టాఫ్ నర్సులని, ఒక సీనియర్ అసిస్టెన్స్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. వైద్యులను కేటాయించినందుకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి కి వినయ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# అక్టోబర్ 4న జపాన్‌లో హను-మాన్ విడుదల

తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'హనుమాన్' సినిమా జపాన్‌లో రిలీజ్‌కు సిద్ధమైంది. అక్టోబర్ 4న అక్కడి ఈ చిత్రం అలరించనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర దర్శకుడు ప్రశాంత్ వర్మతాజాగా ట్వీట్ చేశారు. 'విడుదలైన అన్నిచోట్ల సెన్సేషన్ క్రియేట్ చేసిన 'హనుమాన్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకుల ముందుకు రానుంది. అక్కడి వారికి వినోదాన్ని పంచనుంది. అక్టోబర్ 4న జపనీస్ సబ్‌టైటిల్ వెర్షన్ విడుదల కానుందని పేర్కొన్నారు. దీనికి హ్యాష్‌ట్యాగ్ జత చేశారు. సూపర్ హీరో కథకు ఇతిహాసాన్ని జోడించి తీసిన ఈ చిత్రంలో తేజ సజ్జా హీరోగా నటించగా.. అమృతా అయ్యర్ కథానాయికగా నటించారు. వరలక్ష్మి శరత్‌కుమార్, వినయ్ రాయ్, గెటప్ శ్రీను, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించారు. రూ.40 కోట్ల వ్యయంతో తెరకెక్కిన ఈ చిత్రం సుమారు రూ.300 కోట్లకు పైగా వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి 'జై హనుమాన్' రానుందని చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. 'శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాటేమిటి?' అనే ప్రశ్నకు సమాధానంగా 'జై హనుమాన్' రూపుదిద్దుకోనుంది. 2025లో ఈ సినిమా విడుదల కానుంది. జనవరి నెలలోనే ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి.






## బోనాల కానుకగా నేడు మిస్టర్ బచ్చన్ టీజర్ విడుదల

మాస్ మహరాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి షో రీల్‌తో పాటు పాటలు విడుదల చేయగా ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదలకు ఇంకా 18 రోజులే ఉండడంతో ప్రమోషన్స్ వేగం పెంచింది. ఇందులో భాగంగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ మూవీ టీజర్‌ను బోనాల పండుగ కానుకగా ఆదివారం విడుదల చేయనున్నట్లు తెలిపింది. మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రంలో రవితేజ ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు



## స్టార్స్ తో ఛాన్సుల పై మీనాక్షి మనసులో మాట!

హర్యానా బ్యూటీ మీనాక్షి చౌదరి క్రేజ్ మామూలుగా లేదిప్పుడు. %-%గుంటూరు కారం%-% తర్వాత ఫుల్ బిజీ అయి పోయింది. ఒక్క సక్సెస్ అమ్మడిని ఏకంగా స్టార్ హీరోలకి ప్రమెట్ చేసింది. ప్రస్తుతం కోలీవుడ్ ..టాలీవుడ్ స్టార్ హీరోలతో సినిమాలు చేస్తోంది. రెండు భాషల్లోనూ ఐదారు సినిమాల్లో నటిస్తోంది. మెగాస్టార్ విశ్వంభరలో సైతం కీలక పాత్ర పోషిస్తుంది. ఇటీవలే లేడీ ఓరియేంటెడ్ చిత్రానికి సైతం ప్రమోట్ అయింది. కోలీవుడ్ చిత్రం లో ఛాన్స్ అందుకుంది. మెయిన్ లీడ్ కి మీనాక్షినే ఎంపిక చేసారు. తలపతి విజయ్ తో గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ లోనూ నటిస్తోంది. ఇంకా అమ్మడు ఒకే చెప్పాలే గానీ నిర్మాతలంతా అడ్వాన్సు లివ్వడనికి రెడీగా ఉన్నారు. నటిగా ఇంత బిజీ అవుతుందని మీనాక్షి సైతం ఏనాడు ఊహించి ఉండదు. సెకెండ్ లీడ్ నుంచి ఫస్ట్ లీడ్ కి ప్రమోట్ అవ్వడం అన్నది అంత వీజీ కాదు. ట్యాలెంట్ తో పాటు లక్ కూడా కలిసొస్తేనే సాధ్యపడుతుంది. ఆ విషయలో మీనాక్షి చౌదరి లక్కీ గాళ్ అనే అనాలి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇలా బిజీ అవ్వడం వెనుక ఇంట్రెస్టింగ్ విషయాలు రివీల్ చేసింది. అవకాశాలన్నీ నేను దేవుడు వరంగానే భావిస్తాను. లక్కీగా వచ్చాయనే అంటాను. నేనిక్కడ ట్యాలెంట్ గురించి మట్లాడాను. అలా మాట్లాడాల్సి వస్తే నాకంటే ట్యాలెంటెడ్ బయట చాలా మంది ఉన్నారు. వాళ్లకు రాని అవకాశాలు నాకు వచ్చాయంటూ అందకు ట్యాలెంట్ కాదు. నాకివన్నీ లక్కీగా వచ్చిన అవకాశాలే అంది. దీంతో మీనాక్షి ఎంతో నిజాయితీగా విషయం చెప్పిందంటూ నెటి జనులు పొగిడేస్తున్నారు. నిజమే కదా...ట్యాలెంట్ ఎంతో మందికి ఉంటుంది. కానీ ఇక్కడ అవకాశం రావడం అన్నది ముఖ్యం. అవకాశం వస్తే నిరూపించుకోవడానికి ఓ మార్గం కనిపిస్తుంది. మీనాక్షి అలా నిరూపించుకున్న నటి. ఇచట వాహనములు నిలుపరాదు అనే సినిమాతో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఆ సినిమా ప్రీ రిలీజ్ వేడుకలో దర్శకుడు త్రివిక్రమ్ ఆమె భవిష్యత్ ని ఊహించాడు. పెద్ద హీరోయిన్ అవుతుందని ఆనాడే చెప్పాడు. ఆయన చెప్పినట్లే అవకాశాలు అందుకుంటుంది. ఆయన తెరకెక్కించిన గుంటూరు కారంలో అవకాశం ఇచ్చిన సంగతి తెలిసిందే.

## అల్లరి నరేశ్ కొత్త సినిమా ప్రారంభం



వరుస సినిమాలతో ప్రేక్షకులను పలకరించే అల్లరి నరేశ్ తాజా సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. మెహర్ తేజ్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ వచ్చే వారం నుంచి మొదలుకానున్నట్లు చిత్రబృందం తెలిపింది. 'మీరు అతని కంటి నుంచి తప్పించుకోలేరు' అనే క్యాప్షన్‌తో దీనికి సంబంధించిన ఫొటోలను నిర్మాణ సంస్థ షేర్ చేసింది. నరేశ్ 63వ చిత్రంగా తెరకెక్కనున్న ఇందులో యంగ్ హీరోయిన్ రుహానీ శర్మ కీలకపాత్రలో కనిపించనున్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఇది రానుంది. దీపికా పదుకొణెతో ఇంటిమేట్ సీన్స్.. భయాందోళనకు గురయ్యా: బాలీవుడ్ నటుడు'ఆ.. ఒక్కటీ అడక్కు' అంటూ ఇటీవల నవ్వులు పంచిన అల్లరి నరేశ్ ప్రస్తుతం 'బచ్చల మల్లి'తో బిజీగా ఉన్నారు. సుబ్బు మంగదేవి దీన్ని తెరకెక్కిస్తున్నారు. నరేశ్ మాస్ రగ్గడ్ లుక్‌లో మునుపెన్నడూ చూడని విధంగా కనిపించనున్న ఈ చిత్రంలో ఆయన సరసన అమృత అయ్యర్ ఆడిపాడనున్నారు.

## యానిమల్‌తో ఎంతో నేర్చుకున్నా: తృప్తి దిమ్రి



యానిమల్'తో సూపర్ సక్సెస్ సొంతం చేసుకున్న నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె 'యానిమల్ పార్క్' గురించి స్పందించారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా నటించిన యాక్షన్ డ్రామా 'యానిమల్' ఇందులో జోయాగా కనిపించి యువత మనసు దోచేశారు నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొని.. 'యానిమల్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమా తన కెరీర్‌కు ఏవిధంగా ఉపయోగపడిందనేది చెప్పారు. 'యానిమల్ పార్క్' గురించీ మాట్లాడారు. యానిమల్' నా కెరీర్‌కు ఎంతో ఉపయోగపడింది. దాని తర్వాత నాకు అభిమానులు ఎక్కువయ్యారు. నా గత చిత్రాలను చూస్తున్నారు. అందులో భాగమైనందుకు ఆనందంగా ఉన్నా. ఎంతోమంది గొప్ప నటీనటులతో వర్క్ చేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నా. మా చిత్రానికి తీవ్ర విమర్శలు వచ్చినమాట వాస్తవమే. సినీరంగంలో ఇలాంటివి సాధారణమేనని నా భావన. ప్రతిఒక్కరూ ఏదోఒక సమయంలో ఇలాంటివి ఎదుర్కొంటూనే ఉంటారు అని తెలిపారు. నిజం చెప్పాలంటే.. సినీప్రియుల మాదిరిగానే నాక్కూడా 'యానిమల్ పార్క్' ఎప్పుడు మొదలవుతుందో తెలియదు. ఆ సినిమా కథ ఏమిటి? షూటింగ్ ఎప్పటినుంచి ప్రారంభిస్తారు? అనే విషయాలపై ఏమాత్రం అవగాహన లేదని చెప్పారు. 'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు. తండ్రీ తనయుల సెంటిమెంట్‌తో రూపొందించారు. ఇందులో తీవ్ర హింసను ప్రోత్సహించడం ఏం బాలేదంటూ గతంలో పలువురు బాలీవుడ్ దర్శక - నిర్మాతలు, రచయితలు విమర్శలు చేశారు. 'యానిమల్'కు కొనసాగింపుగా 'యానిమల్ పార్క్' రానుంది. 'యానిమల్ పార్క్' చిత్రీకరణను 2026లో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నాం. మొదటిభాగం కన్నా మరింత భారీగా.. హింసాత్మకంగా.. ప్రేక్షకుల ఊహాలకు అందని యాక్షన్ సన్నివేశాలతో దీన్ని తీర్చిదిద్దుతున్నా' అని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సందీప్‌రెడ్డి వంగా తెలిపారు.




## ఇంటిమేట్ సీన్స్‌లో యాక్ట్ చేయడంలో భయపడ్డా

గెహ్రీయాన్ హీరో సిద్ధాంత్ వివరణ దీపికా పదుకొణె, అనన్యా పాండే, సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'గెహ్రీయాన్' 2022లో అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ఇది విడుదలై విశేష ఆదరణ సొంతం చేసుకుంది. దీపికాపదుకొణెతో ఇంటిమేట్ సీన్స్‌లో యాక్ట్ చేయడంపై నటుడు సిద్ధాంత్ తాజాగా స్పందించారు. ఆ సమయంలో తాను భయాందోళనకు గురైనట్లు చెప్పారు. ఆ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నప్పుడు ఒత్తిడికి గురయ్యా. కంగారుపడ్డా. నిర్మాత కరణ్ జోహార్, మా నాన్న నా పరిస్థితిని అర్థం చేసుకున్నారు. ఆరోజు మా నాన్న చెప్పిన మాటలు నాకింకా గుర్తున్నాయి. గొప్ప దర్శకుడు, పేరుపొందిన నిర్మాణసంస్థ, స్టార్ క్యాస్ట్.. భారతదేశంలో ఉన్న చాలామంది యువ నటులు ఇలాంటి అవకాశం కోసమే ఎదురుచూస్తుంటారు. అవకాశం వచ్చినప్పుడు ఇలాంటి విషయాలను వాళ్లు ఎక్కువగా ఆలోచించరు. నువ్వు ఇంకా ఏం ఆలోచిస్తున్నావు? ఇది నీ వృత్తిలో భాగమే. ఎక్కువగా ఆలోచించి చింతించకు అన్నారు. కరణ్ సైతం ఇదేవిధంగా ధైర్యం చెప్పారు. వాళ్ల మాటలతో ఆయా సన్నివేశాల్లో యాక్ట్ చేశా. సినిమా విడుదలయ్యాక తల్లిదండ్రులతో కలిసి థియేటర్‌కు వెళ్లా. ఇంట్లో వాళ్లకు దూరంగా ఓమూల నిల్చొని సినిమా చూశా' అని చెప్పారు. రణ్‌వీర్‌సింగ్‌తో వివాహమైన అనంతరం ఆమె నటించిన పూర్తిస్థాయి రొమాంటిక్ కథా చిత్రం 'గెహ్రీయాన్'. షకున్ బత్రా దర్శకత్వం వహించారు.